పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
- జిల్లాలో 1,240 మంది అభ్యర్థులు క్వాలీఫై

కామారెడ్డి, అక్టోబర్ 3 : డీఎస్సీ 2024లో క్వాలిఫై అయిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ తెలిపారు. వెరిఫికేషన్ కేంద్రాన్ని కలెక్టర్ గురువారం పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 1,240 మంది అభ్యర్థులు క్వాలీఫై అయ్యారని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అందరి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించినట్లు చెప్పారు. ఈ నెల 5లోగా పరిశీలన పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నందున సర్టిఫికెట్లు పరిశీలనకు 10 టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట డీఈవో రాజు, అధికారులు ఉన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ డిజిటల్ కార్డులు అందజేస్తాం

సబ్ కలెక్టర్ కిరణ్మయి

నాగారంలో సర్వే వివరాలను తెలుసుకుంటున్న బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ రూరల్/మాచారెడ్డి/నాగిరెడ్డిపేట/బాన్సువాడ టౌన్, అక్టోబర్ 3 : ప్రతి కుటుంబానికి హెల్త్‌ప్రొఫైల్‌ను రూపొందించి యూనిక్ నంబర్‌తో స్మార్టు కార్డు ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి కసరత్తు ప్రారంభించింది. జిల్లాలో ఐదు గ్రామ పంచాయతీలు, మూడు వార్డులను పైలట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం ఎంపిక చేసి సర్వేను ప్రారంభించింది. ఇందులో భాగంగా బాన్సువాడ మండలంలోని నాగారం గ్రామ పంచాయతీలో గురువారం డిజిటల్ కార్డుల జారీకి ఇంటింటికీ తిరుగుతూ సర్వేను ప్రారంభించారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి నాగారం గ్రామాన్ని సందర్శించి సర్వే వివరాలను ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. సర్వేపై గ్రామస్తులకు వివరించారు. ప్రతి కుటుంబం హెల్త్ ప్రొఫైల్ రూపొందించి యూనిక్ నంబర్‌తో డిజిటల్ కార్డును అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు నవీన్, సృజన్‌రెడ్డి ఉన్నారు. మాచారెడ్డితోపాటు రాజ్‌ఖాన్‌పేట గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం గురువారం సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీపీవో శ్రీనివాసరావు హాజరై సర్వేను పరిశీలించారు. ఎంపీడీవో గోపీబాబు, ఎంపీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేట మండలంలోని అచ్చాయపల్లిలో చేపడుతున్న డిజిటల్ సర్వేను ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ గురువారం పరిశీలించారు. సర్వేలో నమోదు చేసుకున్న వివరాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. బాన్సువాడలోని ఒకటో వార్డులో సర్వేను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాబాల్లో జోరుగా మందుబాబుల సిట్టింగ్!

- పట్టనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు

బీబీపేట్, అక్టోబర్ 3: దాబాల్లో పర్మిషన్ లేకున్నా నిబంధనలకు విరుద్ధంగా మందుబాబులు జోరుగా సిట్టింగ్ చేస్తున్నారు. బీబీపేటతోపాటు జనగామ మర్రి వద్ద ప్రధాన రోడ్డుల్లో ఉన్న దాబాలు మందుబాబులకు పర్మింట్ రూమ్‌లుగా మారాయి. దీంతో రాత్రి పగలు తేడా లేకుండా జోరుగా సిట్టింగ్ చేస్తున్నారు. ప్రతిరోజూ పోలీసులు ప్రధాన రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తు న్నా దాబాల వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న దాబాలపై చర్యలు తీసుకోవాలని మండలంలోని పలువురు కోరు తున్నారు. దాబాల యజమానులు పోలీసులను మచ్చిక చేసుకోవడంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. బహిరంగ ప్రదేశాల్లో మందుబాబులు సిట్టింగ్ చేస్తున్నా.. పోలీసులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

నేడు వెరిఫికేషన్ చేసుకోవాలి

కామారెడ్డి, అక్టోబర్ 3 : డీఎస్సీ 2024 ఫలితాలు 1ః3 పద్ధతిలో ఎంపికైన అభ్యర్థులు వారి ఫోన్, మెయిల్‌కు మెసేజ్ ఇచ్చినా ఇంత వరకు వెరిఫికేషన్‌కు రాని అభ్యర్థులు ఈ నెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరు కావాలని డీఈవో రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని రూం నంబర్ 223లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు.

10కే రన్‌ను విజయవంతం చేయాలి

కామారెడ్డి, అక్టోబర్ 3 : 10కే రన్‌ను విజయవంతం చేయాలని జిల్లా యువజన, క్రీడల శాఖాధికారి జగన్నాథం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు సీఎం కప్-2024లో భాగంగా హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో 10కే రన్ ర్యాలీని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ర్యాలీ ఈ నెల 5వ తేదీ శనివారం భిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామం నుంచి కామారెడ్డి జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. ఈ ర్యాలీకి ఆహ్వానం పలుకుతూ సిరిసిల్ల రోడ్ నుంచి కామారెడ్డి న్యూ బస్టాండ్ వరకు రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని క్రీడా సంఘాలు, పీఈటీలు, పీడీలు క్రీడాకారులతో ఈ ర్యాలీలో పాల్గొని విజయవంత చేయాలని కోరారు.

డీఎస్సీ జిల్లా ర్యాంకర్‌కు అభినందన

బాన్సువాడ/బాన్సువాడ టౌన్, అక్టోబర్ 3 : పట్టణంలోని బండాగల్లి కాలనీకి చెందిన అబ్దుల్ ఖాదర్ కూతురు సమీరా డీఎస్సీలో జిల్లాస్థాయి 3వ ర్యాంకు సాధించింది. బాన్సువాడలో వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని గురువారం ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమీరాను పోచారం శాలువాతో సన్మానించి అభినందించారు. శ్రీదేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని బాన్సువాడలోని శ్రీకోట దుర్గమ్మ ఆలయానికి సంబంధించిన కరపత్రాలను పోచారం ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు.

ఆర్థికసాయం అందజేత

భిక్కనూరు, అక్టోబర్ 3 : మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన మంగళి నారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం సభ్యులు రూ.ఏడు వేల 500 నగదును బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో కొత్త కుమ్మరి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జేసీబీని అందజేసిన మాజీ ఎమ్మెల్యే

మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌తో జేసీబీ కొనుగోలు చేసిన దేవరాజు

మాచారెడ్డి, అక్టోబర్ 3 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ దళిత నాయకుడు దేవరాజు జేసీబీని కొనుగోలు చేశారు. జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చేతుల మీదుగా గురువారం తాళాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో దళితుల కోసం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకంతో ఎంతో మంది స్వయం ఉపాధి పొందుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళిత బంధు ఊసే లేదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హంజీనాయక్, రాజాగౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్, పిప్పిరి ఆంజనేయులు, రాంరెడ్డి, నవీన్, రాజు, యూను స్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ పోతే ఫిర్యాదు చేయాలి

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, అక్టోబర్ 3 : మొబైల్ ఫోన్ పోతే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సింధూశర్మ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మొబైల్ రికవరీ మేళాలో ఆమె మాట్లాడారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 2020 సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు అందించినట్లు తెలిపారు.

ఇందులో నెల రోజుల క్రితం ఏర్పాటు చేసిన స్పెషల్ టీం ద్వారా 152 సెల్ ఫోన్లను రికవరీ చేశామని, వీటి విలువ సుమారు రూ.20 లక్షల వరకు ఉంటుందని చెప్పారు. వాటిని ఏర్పాటు చేసిన మొబైల్ రికవరీ మేళా కార్యక్రమం ద్వారా బాధితులకు అందజేసినట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది రాజు,శ్రీనివాస్, ఇర్ఫాన్, వినోద్, రాజ్‌కుమార్‌ను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని ఒకరి మృతి

మాచారెడ్డి, అక్టోబర్ 3 : టిప్పర్ బైక్‌ను ఢీకొనడంతో ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ జైల్‌సింగ్(32) మృతి చెందిన ఘటన పాల్వంచ మండలంలోని భవానీపేట శివారులో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధారి మండలంలోని యాచారం గ్రామానికి చెందిన జైల్‌సింగ్ మాచారెడ్డి ఉపాధి హామీ కార్యాయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా రెండేండ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్నాడు. కామారెడ్డిలో నివాసం ఉంటూ మాచారెడ్డిలో పనిచేస్తున్నాడు. గురువారం భవానీపేటలో ఫీల్డ్ విజిట్ చేసి మాచారెడ్డికి బైక్‌పై వెళ్తున్న క్రమంలో మూలమలుపు వద్ద రోడ్డు పక్కన నిల్చున్నాడు. కామారెడ్డి నుంచి మాచారెడ్డి వైపు వెళ్తున్న టిప్పర్ వెనుక నుంచి బైక్‌ను బలంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అంబులెన్స్‌లో క్షతగాత్రుడిని కామారెడ్డికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఏపీవో సాయిబాబా తెలిపారు. మృతుడి భార్య మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.

గుడిసె దగ్ధం.. రూ.50 వేల ఆస్తి నష్టం

కామారెడ్డి, అక్టోబర్ 3 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 35వ వార్డు దేవునిపల్లిలోని హోలియా దాసరి కాలనీలో బుధవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో పెండ్యాల సాయిలుకు చెందిన గుడిసె దగ్ధమైంది. నిత్యావసర వస్తువులు, ద్విచక్ర వాహనం కాలిపోయాయి. సుమారు రూ.50 వేల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు తెలిపాడు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతోనే ఈ ప్రమాదం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనా స్థలాన్ని పోలీసులు, రెవెన్యూ అధికారులు సందర్శించి విచారణ చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

భవనం గోడకూలి వ్యక్తికి గాయాలు

బాన్సువాడ, అక్టోబర్ 3 : పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో ఉన్న కిసాన్ ఇంజినీరింగ్ వర్క్స్ దుకాణం పైన ఉన్న భవనం నుంచి పెచ్చులూడి పడడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుకాణం వద్ద కరెంటు పనులు చేయించేందుకు వచ్చిన వ్యక్తిపై భవనం గోడకూలి తలకు గాయాలుకాగా ద్విచక్ర వాహనం వెనుక భాగం ధ్వంసమైంది. గాయాలైన వ్యక్తికి చికిత్స చేయించి, ద్విచక్ర వాహనాన్ని రిపేరింగ్ చేయిస్తామని భవనం యజమాని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

బాన్సువాడ రూరల్, అక్టోబర్ 3 : రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు బోర్లం సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల/కళాశాలకు చెందిన విద్యార్థిని సాత్విక ఎంపికైనట్లు వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి గురువారం తెలిపారు. ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో అండర్-17 విభాగంలో హ్యాండ్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. త్వరలో నారాయణపేట్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపై విద్యార్థి, పీఈటీ సుప్రితను అభినందించారు.

హైవే అథారిటీ నిబంధనల ప్రకారమే రోడ్డు పనులు చేపట్టాలి

గ్రామస్తులతో మాట్లాడుతున్న ట్రాన్స్‌కో డీఈఈ విజయసారథి

నాగిరెడ్డిపేట, అక్టోబర్ 3: మండలంలో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులు హైవే అథారిటీ నిబంధనల ప్రకారం చేపట్టాలని ట్రాన్స్‌కో డీఈఈ విజయసారథి అన్నారు. ఇష్టానుసారం పనులు చేపడితే నిలిపివేస్తామని ఆయన హెచ్చరించారు. గోపాల్‌పేటలో రహదారి మధ్యలో నుంచి ఇరువైపులా 50 ఫీట్లతో కాకుండా కొన్ని ప్రదేశాల్లో 45 ఫీట్లతో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయిస్తున్నారు. దీంతో పలువురు బుధవారం రాస్తారోకో చేపట్టారు. ఈ విషయమై పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఈఈ గోపాల్‌పేటను సందర్శించారు. స్థానికులతో మాట్లాడారు. పనులను సక్రమంగా చేపట్టాలని, లేదంటే అడ్డుకుంటామని పలువురు హెచ్చరించారు. దీంతో విషయాన్ని హైవే అథారిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, వారితో చర్చించని అనంతరం నిర్ణయం తీసుకుంటామని డీఈఈ తెలిపారు. అప్పటి వరకు పనులను నిలిపివేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయనవెంట లైన్ ఇన్‌స్పెక్టర్ సురేందర్, లైన్‌మన్ శశిధర్‌రెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు బీమా చెక్కును అందజేస్తున్న జాజాల సురేందర్

లింగంపేట, అక్టోబర్ 3: మండలంలోని నల్లమడుగు తండాకు చెందిన దనావత్ శ్రీనివాస్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ బీమా చెక్కును గురువారం అందజేశారు. శ్రీనివాస్ ఇటీవల జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందాడు. అతడికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో పార్టీ తరపున రూ.రెండు లక్షల బీమా మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును మాజీ ఎమ్మెల్యే తండాకు వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సంపత్‌గౌడ్, నాయకులు ముదాం సాయిలు, గాండ్ల నర్సింహులు, గన్నూనాయక్, మహిపాల్‌రెడ్డి, సిద్ధిరాములు, రవి, లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

గాంధారి, అక్టోబర్ 3: మండల కేంద్రంలోని వాగులో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వాగులో మృతదేహం ఉన్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వాగులో నుంచి బయటికి తీయించారు. మృతుడి వయస్సు 45ఏండ్లు ఉంటుందని, మృతదేహంపై తమిళంలో పచ్చబొట్టు ఉన్నదని, దాని అర్థం తెలుగులో వాసుమి అర్థం వస్తుందన్నారు. మృతుడి ఒంటిపై బూడిద రంగు టీ షర్టు, తెలుపు గీతలు ఉన్నాయని, నల్లటి నెక్కరు ఉందన్నారు. అతడు తమిళనాడు లేదా కేరళ వాసి అయి ఉంటాడని అనుమానం వ్యక్తంచేశారు. సంబంధీకులు ఎవరైనా ఉంటే 8712686165 ఫోన్‌నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు.

సెల్‌ఫోన్ అందజేత

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 3: సెల్‌ఫోన్ పోగొట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసిన బాధిత కుటుంబసభ్యునికి దానిని అప్పగించినట్లు ఎస్సై బొజ్జ మహేశ్ తెలిపారు. ఎల్లారెడ్డికి చెందిన కొట్టంల అక్షయ సెప్టెంబర్ 23వ తేదీన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నది. పూర్తి వివరాలతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. వివరాలను సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేయగా.. అక్టోబర్ 2వ తేదీన ఆచూకీ లభించింది. దీంతో దానిని స్వాధీనం చేసుకొని బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేసినట్లు ఎస్సై వివరించారు.

నిజాంసాగర్‌లోకి భారీగా ఇన్‌ఫ్లో

నిజాంసాగర్, అక్టోబర్ 3: నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి గురువారం సాయంత్రం 24వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నదని ప్రాజెక్టు ఏఈ శివప్రసాద్ తెలిపారు. మూడు గేట్ల ద్వారా 22,500 క్యూసెక్కులు, ప్రధాన కాలువ ద్వారా 1500క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు చెప్పారు.

సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించొద్దు

బిచ్కుంద, అక్టోబర్ 3: ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాసంస్థలకు ఈనెల 2 నుంచి 14వ తేదీ వరకు దసరా పండుగ సెలవులను ప్రకటించినట్లు ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సెలవుల్లో ఎవరైనా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

న్యాయవాదిపై దాడి అమానుషం

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 3: నాంపల్లి కోర్టులో న్యాయవాదిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎల్లారెడ్డిలో న్యాయవాదులు గురువారం నిరసన తెలిపారు. ఎల్లారెడ్డి పట్టణంలోని సివిల్ జడ్జి కోర్టులో విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బార్ కౌన్సిల్ అధ్యక్షుడు నవీద్ పర్వేజ్, న్యాయవాదులు సాయిప్రకాశ్ దేశ్‌పాండే, పండరి, గోపాల్‌రావు, నామ శ్రీకాంత్, నామ శ్రీనివాస్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపుపై ఎక్సైజ్ పోలీసుల దాడి

రామారెడ్డి, అక్టోబర్ 3: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో బెల్టుషాపుపై ఎక్సైజ్ పోలీసులు గురువారం దాడిచేశారు. ఈ సందర్భంగా అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఈ విషయమై ఎక్సైజ్ ఎస్సైని వివరణ కోసం ఫోన్‌లో సంప్రదించగా.. ఆయన స్పందించలేదు.

గిద్దలో పశువైద్య శిబిరం

రామారెడ్డి, అక్టోబర్ 3: మండలంలోని గిద్ద గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ, గర్భకోశ, కృత్రిమ గర్భధారణ తదితర చికిత్సలు చేసినట్లు డాక్టర్ రాంచందర్ తెలిపారు. కార్యక్రమంలో వీఎల్వో శ్రీనివాస్, జేవీవో నారాయణ, గోపాలమిత్ర హారిక, పశుమిత్ర మమత పాల్గొన్నారు.

ఆదిత్య దవాఖానలో అరుదైన చికిత్స

కామారెడ్డి, అక్టోబర్ 3 : కామారెడ్డిలోని ఆదిత్య దవాఖానలో గురువారం అరుదైన చికిత్స చేశారు. బాలవ్వ కడుపునొప్పితో ఇబ్బంది పడుతూ దవాఖానకు వచ్చింది. వైద్యులు స్కానింగ్ చేసి ఓవరిన్ సిస్ట్‌ను గుర్తించారు. వైద్యులు ఎస్సీ రెడ్డి, అజయ్, నగేశ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ చేసి 6.5 కిలోల ఓవరిన్ సిస్ట్‌ను తొలగించారు. ఆమె బంధువులు వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ఎల్లారెడ్డి రూరల్, అక్టోబర్ 3: కోతలు పూర్తయ్యే వరకు రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ విస్తరణాధికారులు రాజా గౌడ్, ముఖీద్ అన్నారు. గురువారం అన్నాసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని మత్తడి పల్లి శివారులో రైతులు సాగుచేస్తున్న వరి పంటను వారు పరిశీలించారు. వరికి దోమ పోటు ఆశించినట్లు గుర్తించారు. దీని నివారణకు పిచికారీ చేయాల్సిన మందులను వివరించారు. కార్యక్రమంలో రైతులు మంద గంగారెడ్డి, నర్సారెడ్డి, సాయిరెడ్డి, జంగిటి వెంకటి, అశోక్‌రెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై సమావేశం

నాగిరెడ్డిపేట, అక్టోబర్3: కిచ్చన్నపేట్ సింగిల్ విండో పరిధిలోని రైతులతో గురువారం విండో అధ్యక్షుడు ఆకిడి గంగారెడ్డి సమావేశం నిర్వహించారు. పంటల కోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. అద్దెపై ప్యాడీ క్లీనర్లను ఏర్పాటు చేస్తామని చెప్పారు. మాజీ ఎంపీపీ రాజ్‌దాస్, నాయకుడు సంజీవులు, ఈవో జైపాల్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భార్య రావడం లేదని ఒకరి ఆత్మహత్య

భిక్కనూరు, అక్టోబర్ 3 : భార్య ఇంటికి రావడం లేదని మనస్తాపంతో ఒకరు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై-2 రాంచంద్ర తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన గంధం కేశయ్య(40) భార్యతో ఇటీవల గొడవ జరిగింది. దీంతో భార్య కూతురును తీసుకొని పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్‌లో సంప్రదిస్తే అత్తవారింటికి రానని చెప్పడంతో మనస్తాపం చెంది బుధవారం ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎల్లారెడ్డి అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డి, అక్టోబర్ 3: ఎల్లారెడ్డి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా పద్మ శ్రీకాంత్ గురువారం ఎన్నికైన సందర్భంగా ఆయన సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికకు సహకరించిన కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఏడాది కాలంలో ఎల్లారెడ్డి అభివృద్ధికి తీసుకుకొచ్చిన నిధులు, అభివృద్ధి పనులను వివరించారు. డిజిటల్ హెల్త్ కార్డు పథకం ఏర్పాటు కోసం నియోజక వర్గంలోని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డు, నాగిరెడ్డిపేట మండలంలోని అచ్చాయపల్లి గ్రామాన్ని పైలట్‌గా ఎంపిక చేసి సర్వే చేపడ్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని చెప్పారు.

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న డీఎల్పీవో సురేందర్

లింగంపేట, అక్టోబర్ 3: ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్ అన్నారు. మండలంలోని పోల్కంపేట గ్రామంలో గురువారం నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి ఆయన హాజరై గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడానికి గ్రామంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం పంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు, బీమా పత్రాలను అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేశ్, ఎంపీవో మల్లూరి, ఎస్‌బీఎం కో-ఆర్డినేటర్ నారాయణ, సంచాయతీ కార్యదర్శి ఆశ్వాఖ్, సెర్ప్ సీసీ మన్సూర్, సీఏ నవనీతతో పాటు గ్రామస్తులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మహా సభలను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న సంఘ్ నాయకులు

కామారెడ్డి, అక్టోబర్ 3 : భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీ శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర మహా సభలు నిర్వహించనున్నట్లు భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సభ ద్వారా విన్నవించనున్నట్లు తెలిపారు. ఎలాంటి రాజకీయ సంబంధ